నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | జనవరి 18. 2025 | www.navatelangana.com

డీజీపీని కలిసిన కలెక్టర్



నవ తెలంగాణ మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర డీజీపీ డా.జితేందర్ ను మర్యాద పూర్వకం గా కలసిన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మండల ప్రత్యేక అధికారి వెంకటేష్



నవతెలంగాణ మిడ్జిల్
అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను ఆకస్మికంగా మండల ప్రత్యేక అధికారి వెంకటేష్ తనిఖీ చేశారు. శుక్రవారం మండలంలోని చిల్వర్,వేల్గొమ్ముల, వస్పుల, వల్లభరావుపల్లి, సింగం దొడ్డి, మంగలిగడ్డ తాండ గ్రామ పంచా యతీలో, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల ఇంటికి వెళ్లి దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్, యాపీ రాజు, ఎంపీడీవో గీతాంజలి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, రవితేజ, ఏవో సిద్ధార్థ, ఏపీఎం రాందాస్ నాయక్, ఏపీవో రాజేష్, శ్రావణ్ కుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సుదర్శను, ఖలీల్, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, వేణమ్మ నాగేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్, సత్యం గౌడ్, కాంగ్రెస్ నాయకులు, సాయిలు, జాంగిర్, నాగరాజు గౌడ్, మోహన్, బాబా, జాంగిర్ ఉన్నారు.

నవతెలంగాణ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -రాజాపూర్
రాజాపూర్ మండల పోలీస్ స్టేషన్లో 2025 సంవత్సరము గల నూతన నవ తెలంగాణ క్యాలెండర్లను పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఎస్సై రవి నాయక్ శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ చందర్, ఏఎస్ఐ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సమక్షంలో మండల స్థాయి అధికారుల ధ్రువీకరణ



నవతెలంగాణ రాజాపూర్
రాజాపూర్ మండల కేంద్రంలోని రాఘవపూర్, కొర్ర తండా గ్రామపంచాయతీలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, (భూమిలేని జాబ్ కార్డు ఉన్నవారికి సంవత్సరానికి 12000/-) ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు,పొందుటకై అర్హత గల లబ్దిదారులను గుర్తించడానికి, మండల స్థాయి అధికారులు శుక్రవారం రోజున రాఘవపూర్, కొర్ర తండా గ్రామపంచాయతీలో పర్యవేక్షించి ధ్రువీకరణ చేపట్టారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడిఓ మశ్చంధర్ ,డిప్యూటీ తహసీల్దార్ భారతి, విలేజ్ అగ్రికల్చర్ ఆఫీసర్ మహేష్ ,పంచా యతీ సెక్రటరీ రాధాకృష్ణ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు , మల్కాపురం మహేందర్ గౌడ్ ,నర్సింలు లాలు పద్మమ్మ,సరిత గ్రామ ప్రజలు సమక్షంలో ధ్రువీకరణ చేశారు,.

ఎమ్మెల్యేను కలిసిన ఓబీసీ చైర్మన్ తిరుపతి



నవతెలంగాణ బాలానగర్
గ్రామం లో పలు అభివృద్ధి పనుల కొరకు నిధులు అడిగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత.తిరుపతి శుక్రవారం మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రం మూడా కార్యా లయం లో ఎమ్మెల్యే ని కలిసిన తిరుపతి మూడాన నిధుల నుండి గ్రామం లో పాలు అభివృద్ధి కొరకు నిధులు ఇవ్వాలని కోరిన మహబూ బ్‌నగర్ జిల్లా ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి తిరుపతి అడిగిన వెంటనే 50, లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు నిధులు విడుదల చెయ్యాలని అధికా రులకు జడ్చర్ల శాసన సభ్యులు అనిరుథ్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. వెంటనే బాలానగర్ అమ్మపల్లి గ్రామం లో అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయించిన శాసన సభ్యులు అనిరుథ్ రెడ్డి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓబీసీ జిల్లా చైర్మన్ తిరుపతి పలు అభివృద్ధి పనులకు కేటాయిస్తామని జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి అన్నారు.

మార్కెట్ యార్డులో అభివృద్ధి పనులు

- మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్

నవతెలంగాణ- నవాబ్‌పేట
మండల కేంద్రము లోని బాలాజీ మార్కెట్ యార్డులో కోటి రూపాయల అంచనాలతో సెట్టర్ లు, షెడ్లు,సీసీ రోడ్లు , హైమాస్ట్ లైట్లు , రైతులకు టాయిలెట్లు నిర్మాణానికి సంబంధించి అభివృద్ధి పనులు చేసేందుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ కృష్ణయ్యతో ఎస్టిమేట్స్ వేసి సంబంధించిన అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు ఆవరణలో రైతుల సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆదాయం రావడానికి సెట్టర్లు షెడ్లు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు.ఈ కార్యక్ర మంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ తులసి రాం నాయక్ మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్ కుమార్, డైరెక్టర్ శివ కుమార్ ,యువత అధ్యక్షుడు నీలకంఠం, నాయకులు అంబదాస్ నాయక్,రాము, మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మహిళల్లో నైపుణ్యతను వెలికి తీయడానికే రంగవల్లి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు



నవతెలంగాణ మిడ్జిల్
మహిళల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికే ముగ్గుల పోటీలను నిర్వహించామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు. అరుణ జ్ఞాపకార్థగా మిడ్జిల్ మండలంలోని వాడియాల గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలను నిర్వహించామని ఆయన తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు, కుర్చీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, టీఎన్జీవో జడ్చర్ల తాలూకా అధ్యక్షులు తిరుపతియ,మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ గడ్డల విజయ్ కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, ప్రభావతి, గ్రామ ఆస్తులు, పాండురంగారావు, శంకర్, కుటుంబ సభ్యులు సృజన్ చక్రవర్తి, డాక్టర్ సుదీప్తి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పథకాల క్షేత్రస్థాయి పరిశీలన 20లోగా పూర్తి చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ -నవాబ్ పేట.
రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్ల,రైతు భరోసా,రేషన్ కార్డులు జారీకి అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ విజయేందిర బోయి మండల పరిధిలోని పోమాల గ్రామంలో శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వే బృంధం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు.వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను,సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు.రైతు భరోసాకు ఏ విధంగా వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తిస్తున్నారు తెలుసుకున్నారు.డీటీసీపీ ముడా లే అవుట్ లు,మైనింగ్ భూములు,సర్వే నెంబర్ వారీగా రైతుల జాబితా వివరాలతో పరిశీలించి వ్యవసాయ యోగ్యమైన,వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి అర్హుల జాబితా రూపొందిస్తున్నట్లు అధికారులు వివరించారు.రేషన్ కార్డుల జారీకి సమగ్ర కుంటుంబ సర్వే సందర్భంగా రేషన్ కార్డులు లేని వారి జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హుల జాబితా రూపొందించుటకు పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు.అర్హుల జాబితా రూపొందించి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలలో ప్రదర్శించి చదివి ఆమోదించాలని,ఏమైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించి పరిష్కరించాలని అన్నారు.త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని,తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్దిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహ చారి పంచాయతీ కార్యదర్శి రాజెందర్ రెడ్డి గోపాల్ గ్రామ పెద్దలు కృష్ణయ్య రమేష్ గౌడ్ కుమార్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబసుకు జోహార్లు

- మార్క్సిస్టు మహోన్నత దిగ్గజం జ్యోతిబసు
- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ , నల్లవెల్లి కురుమూర్తి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్
మార్క్సిస్టు మహోన్నత దిగ్గజం జ్యోతిబసు అని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ ,నల్లవెల్లి కురుమూర్తి అన్నారు.శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జ్యోతిబసు 14వ వర్ధంతి నీ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ముందుగా జ్యోతిబసు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రిగా అవకాశమొచ్చిన ఆదేశానికి కంకణ బద్ధుడై పార్టీ ఆదేశానికి విలువ ఇచ్చి ప్రధానమంత్రిపదవిని వదులుకున్న మనిషి. క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుడని ఆయనను కొనియాడారు. 23 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించి బెంగాల్ ప్రజలతో ప్రశంసలు పొందిన మహనేత జ్యోతిబసు. పజలను చైతన్యవంతం చేసిన మహోన్నతమైన నాయకుడు, కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిటి బ్యూరో సభ్యుడిగా 1964 నుంచి 2008 వరకు క్రమ శిక్షణతో నిలబడ్డారు. బెంగాల్లో పేద రైతులకు భూ పంపిణీ చేశారని గుర్తుచేశారు.పేద ప్రజల కోసం జ్యోతిబసు చేసిన కృషిని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.రాజ్ కుమార్, సీపీ(ఎం)పార్టీ సభ్యులు వరదగాలన్న, తిరుమలయ్య, కయ్యం,పడాల వెంకటయ్య, ఎర్ర వెంకటయ్య, భాస్కర్ రాము పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా పోలీస్ పని భేష్

- క్రైమ్ తగ్గించేందుకు ప్రణాళిక
- రాష్ట్ర డీజీపీ జితేందర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని క్రైమ్ తగ్గించడంలో పోలీసులు చేస్తున్న పని బేస్ గా ఉందని తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా ఎస్పీలు ఉన్నత అధికారులతో గత ఏడాదిలో జరిగిన క్రైమ్ ,కేసులు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ నుండి కానిస్టేబుల్ వరకు శాంతిభద్రతలు రక్షించడంలో సఫలీకృతం అవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రోడ్డు ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు భూ తగాదాల కేసులు కుటుంబ తగాదాల కేసులు మొదలగు అంశాలను కూలంకుషంగా చర్చించామన్నారు. అందరికీ తగు సూచనలు చేశానని తెలిపారు రాబోయే రోజులలో జాతీయ రహదారి మొదలుకొని అంతర్ జిల్లాల రహదారులపై కూడా ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునే విధంగా హెహాలీ శాఖ తరపున మిగతా శాఖలను కలుపుకొని ప్రతి నెల రివ్యూ చేస్తూ, పనిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాల్లో పోలీస్ స్టేషన్లో పెరుగుతున్న కేసులు, పని భక్తుడి తగ్గించేందుకు అక్కడి పోలీస్ స్టేషను అప్ గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇస్తున్నట్లు వారు వెల్లడించారు.. పక్క రాష్ట్రం చతిస్గడ్ లో మావోయిస్టులపై అక్కడి ప్రభుత్వం ప్రభావాన్ని తగ్గించేందుకు చేస్తున్న పని అక్కడినుండి మన రాష్ట్రంలోకి మావోయిస్టులు రాకుండా సరిహద్దు ప్రాంతాలలో నిరంతరం నిఘా పెంచినట్లు వారు వెల్లడించారు. పోలీస్ శాఖలో పదవి విరమణ పొందిన వారికి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జోగులాంబ గద్వాల జోన్ డిఐజి ఎల్ . చౌహాన్, జిల్లా ఎస్పీ డి జానకి ఉమ్మడి జిల్లా ఎస్పీలు పాల్గొన్నారు.

అల్పాహారం కోసం ఎదురుచూపులు ?

- పస్తులతో ప్రత్యేక తరగతులకు పది విద్యార్థులు
- ఉత్తమ ఫలితాల కోసమే ప్రభుత్వం లక్ష్యం ?
- అర్ధాకలితోనే చదువుల కొనసాగింపు
- పట్టించుకొని పాలకులు

పది తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యంతో విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం సాయంత్రం గంట చొప్పున అదనంగా క్లాసులు నిర్వహిస్తున్నారు. అయితే ఇంటి వద్ద అన్నం కూర తయారు చేసుకోకపోవడంతో ఖాళీ కడుపుతో తరగతులకు హాజరై విద్యార్థులు మధ్యాహ్న భోజనం వరకు వేచి చూడాల్సి వస్తుంది.దాతలు ముందుకు వస్తే అల్పాహారం పెట్టే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.



నవతెలంగాణ- వీపనగండ్ల
వీపనగండ్ల మండలంలో కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు, గోవర్ధనగిరి, కల్వరాల, తూముకుంట,సంగినేనిపల్లి,బొల్లారం,వీపనగండ్ల జడ్పీహెచ్ఎస్ బాలుర ప్రభుత్వ పాఠశాలలో మొత్తం పది తరగతి 141 విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. తుంకుంట ప్రభుత్వ పాఠశాలకు సంపత్ రావు పల్లి,నాగర్ల బండ తండా నుంచి విద్యార్థులు పాఠశాలకు రావడం జరుగుతుంది. అదేవిధంగా కల్వరాల ప్రభుత్వ నత పాఠశాలకు పుల్గర్ చర్ల గ్రామం నుంచి, బొల్లారం ఉన్నత పాఠశాలకు, కొర్ల కుంట గ్రామం నుంచి విద్యార్థులు పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులు పస్తుల తో ప్రత్యేక తరగతులకు హాజరు కావాల్సి వస్తుందని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించేందుకు ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సాయంత్రం 4. 15 నుంచి 5 .15 వరకు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు అంటే విద్యార్థులు ఉదయం ఏడు గంటలకే ఇంటి నుంచి పాఠశాలలకు బయలుదేరాలి. అప్పటికి ఇంటిదగ్గర అన్నం కూర తయారు దీంతో స్నానం చేసి తయారై కడుపుతో బడికి వస్తుంటారు.అప్పటినుంచి మధ్యాహ్నం భోజనం వరకూ ఎదురు చూడాల్సి వస్తుందని విద్యార్థులు పేర్కొంటున్నారు తిరిగి సాయంత్రం 6 గంటలకు దాటితేనే ఇంటికి వెళ్లి ఏదైనా తినాల్సి వస్తుందన్నారు.గతంలో పదో తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం స్నాక్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది ఈ సంవత్సరం అల్పాహారం కోసం నిధులు మంజూరు చేయలేదు.దీంతో దాతల సహకారంతో స్నాక్స్ పెట్టించాలని జిల్లా అధికా రులు మండల స్థాయి ఉపాధ్యాయులకు ఆదేశించినట్లు సమాచారం. విద్యార్థుల స్నాక్ కోసం ఎవరి వద్దకు వెళ్లి అడగాలని అయోమయ స్థితిలో ఉపాధ్యాయులున్నారు. గోవర్ధనగిరి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ బందం అందరూ సహకారంతో విద్యార్థులకు అల్పాహారం చేయడానికి సిద్ధమయ్యారు.కానీ మండలంలోని మిగతా పాఠశాలలో మాత్రం విద్యార్థులు అర్ధాకలితో చదువులు కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రభుత్వం పునరా ఆలోచన చేసి అల్పాహారం కోసం నిధులు కేటాయించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

దాతలు ముందుకు వస్తేనే



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉదయం సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు బోధిస్తున్నాం.ఒక గోవర్ధనగిరి జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థు లకు అల్పారం పెట్టేందుకు ఉపాధ్యా యుల సహ కారంతో ఏర్పాట్లు చేశాం. మిగతా గ్రామాలలో దాతలు ముందుకొచ్చి స్నాక్స్ ఇచ్చేం దుకు, అల్పాహారం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలి.

నరసింహ,ఎంఈఓ



ఆకలితో మధ్యాహ్న భోజనం పెట్టేవరకు వేచి చూడాలి



నేను ప్రతిరోజు మా గ్రామం నుంచి తూముకుంటకు ఎనిమిది గంటలకు బడికి వెళ్తాను ఇంట్లో టీ మాత్రమే తాగి వెళ్లడం వల్ల ఆకలి వేస్తుంది. ఆకలి అయిన మధ్యాహ్న భోజనం పెట్టేవరకు వేచి చూడాల్సి వస్తుంది. ఉదయం సాయంత్రం స్నాక్స్ పెడితే బాగుంటుంది.

తరుణ్ ,నాగర్లబండ తండ గ్రామం

అల్పాహారానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి



ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సాధించేందుకు ప్రత్యేక తరగతులు పదవ తరగతి విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుంది. ఉదయం ఇంటిదగ్గర తినకుండానే విద్యార్థులు పాఠశాలకు రావడం జరుగుతుంది. ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలి.

ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ

అన్నం తినకుండా బడికి వస్తున్నాం.



సంపత్ రావు పల్లి గ్రామం నుంచి తూముకుంట గ్రామం లో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలకు పదవ తరగతి చదువుచున్నాను. ఉదయం ఎన్ని గంటలకే క్లాసు లు ఉన్నాయని, ఏడు గంటలకి ఇంటి నుంచి రావడం జరుగుతుంది. అప్పటివరకు ఇంటి దగ్గర అన్నం కూర కాకపోవడంతో ఏం తినకుండానే బడికి వెళ్తున్నాం.

రామ్ చరణ్ ,సంపత్ రావు పల్లి గ్రామం

విద్యార్థులకు స్నాక్స్ ఏర్పాటు చేయాలి



ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఉదయాన్నే పాఠశాలలకు విద్యార్థులు రావడం జరుగుతుంది. ఉదయం ,సాయంత్రం పూట విద్యార్థులకు ప్రభుత్వ స్నాక్స్ ఏర్పాటు చేయాలి.

డి. కృష్ణయ్య
టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఇందిరమ్మ కమిటీలకు ప్రాధాన్యత కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య



నవతెలంగాణ -నవాబ్‌పేట
రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకాల అమలు కొరకై గ్రామాలలో సర్వే కి వెళ్లే అధికారులు తప్పని సరిగా మీ వెంట ఇందిరమ్మ కమిటీ సభ్యులను తీసుకొని వెళ్లాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంచంద్రయ్య సూచించారు.గ్రామాలలో పథకాలను అమలు చేసేందుకు నిర్వహించే సర్వేలో కొందరు స్పెషల్ ఆఫీసర్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులను వెంటపెట్టుకొని వెళ్లకుండా తామే వెళ్లి ఇండ్లు,పథకాలు మంజూరు చేస్తామన్నారు. దానికి సంబంధించిన అధికారం అంతా తమకే ఉందని అంటున్నారని శాసన సభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి దృష్టికి వచ్చిందన్నారు. ఇది ప్రభుత్వ విధానానికి పూర్తిగా వ్యతిరేకం ఈ విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు లేకుండా అధికారులు ఒక్కరే వెళ్లి సర్వే చేస్తే అలాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.అధికారులు సర్వే కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులను తప్పనిసరిగా వెంటపెట్టుకుని వెళ్లాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా ఈ విషయాన్ని గమనించి ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీ సభ్యులను అధికారులు నిర్లక్ష్యం చేస్తే వెంటనే ఆ విషయాన్ని తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

మెరుగైన సేవలు అందించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాన... మహబూబ్ నగర్
ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో తెలంగాణ మెడికల్ ఉద్యోగుల సంఘం మరియు కాంటాక్ట్ వర్కస్ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రి లో పనిచేయడం డ్యూటీ గా కాకుండా బాధ్యత గా భావించాలని, ఆసుపత్రి లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రోగులను ఆప్యాయంగా పలకరించాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో మన జిల్లా జనరల్ ఆస్పత్రి కి మంచి పేరు తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ సామ్యూల్, బెజ్జుగం రాఘవేంధర్, ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాంమోహన్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు తయారు చేసిన జాబితాలు ఫైనల్ కాదు

- అర్హులైన వారి పేర్లు గ్రామ సభల్లో చేర్చుతాం
- గ్రామ సభల్లో ఆమోదం పొందిన తుది జాబితాలు సిద్ధం చేస్తాం
- స్పష్టం చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



నవతెలంగాణ బాలానగర్
ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి మండల శాఖ అధికారులు ఈనెల 17 నుండి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు అధికారులు ప్రస్తుతం చూపుతున్న జాబితాలు ఫైనల్ కాదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారంస్పష్టం చేశారు. గ్రామ సభల్లో అవసరమైన పేర్లను వాటిలో చేర్చి గ్రామ సభల ఆమోదం పొందిన తర్వాతనే తుది జాబితాలు తయారవుతా యని చెప్పారు. ఈ లోపుగా అధికారులు తయారు చేసిన జాబితాల్లో తమ పేర్లు లేవని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్దిదారుల జాబితాలలో అనర్హుల పేర్లు, అర్హుల పేర్లు కనిపించడం లేదని పలు ప్రాంతాల నుంచి తన దృష్టికి ఫిర్యాదులు వచ్చాయని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఒక గ్రామంలో 200 మంది దరఖాస్తులు చేసుకోగా ప్రస్తుతం ఆ గ్రామానికి లిస్ట్ వచ్చినట్లు సమాచారం ఉన్నదాన్ని ఆయన అన్నారు.అధికారులు తయారుచేసిన జాబితాలో కొన్నిచోట్ల ఒకే రాజకీయ వర్గానికి చెందిన వారి పేర్లు కూడా ఉన్నాయని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. అయితే ప్రస్తుతం అధికారులు తయారుచేసిన ఈ జాబితాలు ఫైనల్ కాదని ఈనెల 21 నుంచి 25 వరకు జరగనున్న గ్రామసభల్లో లబ్ధిదారుల తుది జాబితాలు తయారవుతాయని తెలిపారు. గ్రామ సభలలో అధికారులు తయారుచేసిన జాబితాలను సమీక్షించి వాటిలో నుండి అనర్హుల పేర్లను తొలగించి అర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చడం జరుగుతుందని వివరించారు. ఈ విధంగా గ్రామ సభల్లో సమీక్షించి ఆమోదించిన జాబితాలు మాత్రమే ఫైనల్ అని అందరు గుర్తించాలని అనిరుధ్ రెడ్డి కోరారు.ఈ లోపుగా అధికారులు తయారు చేసిన జాబితాలలో తమ పేర్లు లేవని ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అన్ని అర్హతలు కలిగి ఉన్నా ఎంపిక కాని వారు ఎవరైనా ఉంటే అలాంటి వారు జడ్చర్ల లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే అలాంటి వాటిని సరిదిద్దేలా చూస్తామని అనిరుధ్ రెడ్డి హామీ ఇచ్చారు.

ప్రతిపక్ష హోదాలో ఉండి నిర్మాణపరమైన సూచన లు ఇవ్వాలి.

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ వీపనగండ్ల

ప్రతిపక్ష హోదాలో ఉండి నిర్మాణ పరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ గ్రామం లోని క్యాంప్ ఆఫీసులో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి కృష్ణారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల, ప్రజల రైతుల పక్షాన ప్రజాస్వామ్యత పాలనను అందిస్తుందని పేర్కొన్నారు. కానీ ప్రతిపక్ష హోదాలో ఉండి పరమైన సూచనలు సలహాలు ఇవ్వాల్సింది పోయి అడ్డగోలు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని వారి మాటలను ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేరని అన్నారు ఈ ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ఇప్పటికే 22 వేలకోట్ల రుణమాఫీ చేసిందని మిగతా రైతులు కూడా ఎవరైతే రెండు లక్షల వరకు రుణం తీసుకొని చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఆగిపోయిన వారి రుణాలను కూడా త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందన్నారు ఈనెల 26 వ తేదీన నుండి కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా లాంటి పథకాలు కూడా అమలు చేయబోతున్నామన్నారు. ఈ ప్రభుత్వ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి తావు లేకుండా గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు పేదల పక్షాల నిలబడే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ బంగారి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు కొల్లాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి , మాజీ సర్పంచులు బీచుపల్లి యాదవ్, తిరుపతయ్య యాదవ్ ,రంజిత్ కుమార్, చిన్నంబాయి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిదంబరెడ్డి, యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు అగ్గన్న గారి శ్రీలత ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ నాయకులు వడ్డేమాన్ బిచ్చన్న యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగా రి శ్రీనివాసులు ఆర్డీఓ సుబ్రహ్మణ్యం ఎంపీడీవో రమణారావు, తాసిల్దార్, ఇక్బాల్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

సోలిపూర్‌ను అభివృద్ధి చేసుకుందాం

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవతెలంగాణ వనపర్తి

ఖిల్లా ఘణపురం మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయిన సోళీపురం గ్రామాన్ని మండల కేంద్రంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుందామని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సోలిపురంలో ఉన్నత పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, తెలుగువాడలో ఐదు లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని, గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సైతం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లోను విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో బలుపేతం చేసేందుకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, వనపర్తి శాసనసభ్యులుగా నేను తమకు కేటాయించిన నిధులను కేవలం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకే కేటాయించేందుకు నిర్ణయం తీసుకున్నామని ఎమ్మెల్యే చెప్పారు. క్రీడల బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా నాలుగు క్రీడ పాఠశాలను ప్రారంభిస్తున్నారని అందులో ఒకటి వనపర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లో సోలిపురం తో పాటు పెద్దమందడి మండలంలోని వెల్టూర్ జంగమయ్యపల్లి బలిజపల్లి గ్రామాలను మండల కేంద్రాలుగా చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. సోలిపురం లో సింగిల్ విండో, ఏర్పాటుతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసుకుందామని వివరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్, మండల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణా పనులు ప్రారంభం

ఖిల్లా గణపురం మండలం షాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం పనులను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన

ఖిల్లా ఘణపురం మండలంలోని ముందరి తండా, మల్కుమియన్ పల్లి గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులు 20 లక్షలతో ఈ గ్రామపంచాయతీ భవన నిర్మాణాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం ఉండే విధంగా చూస్తామని గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయడంతో గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన సమావేశాలను సమీక్షలను నిర్వహించుకోవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కారంతో, గ్రామాభివృద్ధికి పాటుపడదాం

గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలన్నింటిని పరిష్కరించుకుందామని రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి నేడు భూభారతి రూపొందించిందని సమస్యలున్న ప్రతి ఒక్కరు స్థానిక తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఖిల్లా ఘణపురం మండలం ఎన్కి తండాలో శుక్రవారం నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 40,000 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల ద్వారా గ్రామాలలో ఇప్పటికీ తాగునీటి సమస్యలు ఉన్నాయని నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం నేటికీ మూడు కోట్ల రూపాయల సొంత నిధులు ఖర్చు చేశానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎనికి తాండాలో కొంతమంది రైతుల భూములను ధరణి లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని కొందరు' దళారులు సొంతం చేసుకుని ప్రభుత్వ డబ్బులను స్వాహా చేస్తున్నారని అలాంటి వారిపై చట్టపరమైన విచారణ చేపట్టి నిజమైన లబ్ధిదారులకు చెల్లింపులు చేస్తామని ఎమ్మెల్యే గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మెఘా రెడ్డి ..

నవతెలంగాణ- పెబ్బేరు



శ్రీరంగాపూర్ పట్టణ, మండల పరిధిలో పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు శని వారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేయ నున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను కాంగ్రెస్ ముఖ్య నాయకులు సమావేశం చర్చించారు. శంకుస్థాపనల అనం తరం కార్యకర్తలతో ఎమ్మెల్యే ముఖాముఖీ మాట్లాడ తారు.ఈ సమీక్ష సమావేశ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, కురుమన్న, జె ఆశన్న, సయ్యద్ వాయిద్దీన్, శేరుపల్లి నాగరాజు సాగర్,వెంకటయ్య యాదవ్,నాగరాల శివయ్య సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
- గ్రామ మున్సిపల్ వార్డుల కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ



నవ తెలంగాణ వనపర్తి

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని, అందుకు సంబంధించిన గ్రామ, మున్సిపల్ వార్డుల కమిటీలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్ళు నిర్మించుకునేందుకు రూ 5.00 లక్షల ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ పథకంలో ఏ ఒక్క అర్హత లేని వారికి కాకుండా అర్హత ఉన్న లబ్ధిదారులను మాత్రమే ఎంపిక చేసేందుకు ఈ గ్రామ కమిటీలు, మున్సిపల్ వార్డు కమిటీకి కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామ కమిటీలో చైర్మన్ గా గ్రామ సర్పంచ్ లేదా స్పెషల్ ఆఫీసర్ వ్యవహరిస్తారని, ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు గ్రామ ప్రజలు అందులో ఒకరు బి.సి. మరో వ్యక్తి ఎస్సి లేదా ఎస్టి నుండి సభ్యులుగా ఉంటారన్నారు. పంచాయతీ సెక్రటరీ కన్వీనర్ గా ఉంటారని పేర్కొన్నారు. మున్సిపల్ వార్డుల్లో అయితే కౌన్సిలర్ లేదా స్పెషల్ ఆఫీసర్ చైర్మన్ గా ఉండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు, ముగ్గురు వార్డు ప్రజలు అందులో ఒకరు బి.సి. ఇంకొకరు ఎస్సి లేదా ఎస్టి కేటగిరి నుండి సభ్యులు గా ఉంటారని పేర్కొన్నారు. వార్డు ఆఫీసర్ కన్వీనర్ గా ఉండే ఈ కమిటీలను అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల నుండి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల నుండి జాబితా తెప్పించుకొని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులకు కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామ కమిటీలు అర్హులైన లబ్ధిదారులతో జాబితాను తీర్మానం చేసి ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లకు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కమిటీలు జనవరి 21 నుండి 24 వరకు అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల తుది జాబితా రూపొందిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు

నవతెలంగాణ -వీపనగండ్ల.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. సంగారెడ్డి జిల్లాలో 25 వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల సంబంధించిన వాల్ పోస్టర్లను చిన్నంబాయి మండల చౌరస్తాలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.మహాసభలో గడచిన మూడు ఏళ్లలో చేసిన ఆందోళన పోరాటాలు, కార్యక్రమాలను, ప్రజలు రైతులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాటతప్పిందని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదన్నారు ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్లో నిధులు తగ్గించి నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీల రోజు కూలి 600 రూపాయలు 200 రోజుల పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఒక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేశారు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయాలని వ్యవసాయ కూలీలకు పులి చట్టం చేయాలని డిమాండ్ చేశారు . జాబ్ క్యాలెండర్ను ప్రకారంగా నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉన్నారు.25వ తేదీన పెద్ద బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిటి బ్యూరో సభ్యురాలు బృందాకరత్, బివి రాఘవులు అవుతున్నా రన్నారు. ఈ బహిరంగ సభకు రైతులు కార్మికులు నిరుద్యోగులు వ్యవసాయ కూలీలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆది ,మండల కార్యదర్శి ఎం వెంకటేష్ చిన్నంబాయి గ్రామ శాఖ కార్యదర్శి వెంకటస్వామి, వెంకటయ్య, బాలమ్మ తిరుపతయ్య, బుజ్జన్న, గోపాల్, శ్రీనివాసులు, కృష్ణవేణి పాల్గొన్నారు.

కృష్ణా జలాలకు ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ వనపర్తి

ఖిల్లా ఘణపురం మండలం మల్కాపురం గ్రామానికి చేరుకున్న కృష్ణమ్మ జలాలకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పూజలు చేశారు. సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారమని గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు నాయకులకు అధికారులకు విన్నవించుకున్న గ్రామానికి అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కృష్ణ నీటిని గ్రామానికి మళ్లించారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. గతంలో నీరొచ్చిన పొలాలపై పడి రైతు పొలాలకు అందేది కాదని నేడు కేఎల్ఐ-8 కాలువ నుంచి నేరుగా గ్రామానికి నీరందనంపై గ్రామస్తులు హర్షణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు సోలిపురం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటయ్య, వెంకట్రావు, నాయకులు సాయిచరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్,ప్రకాష్, కొండారెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

అర్హులను గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



నవ తెలంగాణ- ఆత్మకూరు.

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం ఆత్మకూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు మండల పరిధిలోని మూలమళ్ళ గ్రామం ఆకస్మికంగా సందర్శించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లు సమయానికి విధులలో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహసీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆలస్యం చేయకుండా వ్యవసాయెతర భూములు, లే అవుట్లు చేసినవి, భూసేకరణ చేసినవి తదితర భూములను గుర్తించలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లో నిజంగా అద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. సమావేశంలో ప్రత్యేక అధికారి బీరం సుబ్బారెడ్డి, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలం నిధులు కేటాయించండి



నవతెలంగాణ- పెబ్బేరు

నాయి బ్రాహ్మణ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిధు లు మంజూరు చేయాలని పెబ్బేరు నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు నారాయణదాసు బాలకృష్ణ అధ్యక్షులు సదుర్ల శంకర్ ప్రధాన కార్యదర్శి సదుర్ల సురేష్ ఆధ్వర్యంలో పెబ్బేర్ మున్సిపల్ కమిషనర్ గణేష్ బాబుకి శుక్రవారం.వినతి పత్రం అందించారు. గతంలో నిర్మించుకున్న భవనాన్ని రోడ్డు విస్తరణ బాధితుల కోసం స్థలాలు కేటాయించే సందర్భంలో మున్సిపాలిటీ పాలక వర్గం భవనాన్ని తొలగించారని, దానికి బదులుగా కమ్యూనిటీ హాల్ కొరకు స్థలం హాల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవ సంఘం సభ్యులు నారాయ ణదాసు చంద్రశేఖర్, సదుర్ల శాంతన్న, ఆరేపల్లి రాజేష్, దొడ్ల వరదరాజు, నారాయణదాసు ఆంజ నేయులు, అజ్జకొల్లు కృష్ణ, నారాయ ణదాసు రవి, ఏముగడ్డ పరమేష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

డయాలసిస్ కేంద్రం ఏర్పాటు పై పరిశీలన



నవ తెలంగాణ- ఆత్మకూరు.

ఆత్మకూరు మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి నందు త్వరలో ఏర్పాటు చేయబోయే అధ్యాయాలు కేంద్రం ఏర్పాటు పై వనపర్తి డయాబెటిస్ టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గదుల సంఖ్య ఏర్పాటు వాటిపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ సూపర్డెంట్ హరి నారాయణ, డాక్టర్ నిస్సార్, ఆసుపత్రి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరాజు, రహమతుల్లా, రవి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల కోసం ఉద్యమిస్తాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజు

నవతెలంగాణ-ఆత్మకూరు

వ్యవసాయ కార్మికుల కోసం ఉద్యమిస్తానని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాజు అన్నారు. పట్టణంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల సీపీఐ(ఎం)కార్యదర్శి ఎస్ రాజు విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సమస్యలపై ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా



నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య ,టిఆర్ఎస్ నాయకులు రవికుమార్ యాదవ్, సీపీఐ(ఎం) నాయకులు భారతీయుడు ,ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి జ్యోతిబసు సేవలు ఎనలేనివి

- సీపీఐ(ఎం) నాయకులు ఎం డి జబ్బార్ ,పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ వనపర్తి

భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు కు, ప్రజాస్వామ్యానికి సీపీఐ(ఎం) వ్యవస్థాపకులు ఒకరైన జ్యోతిబసు సేవలు ఎనలేనివని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఎం.డి జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. వనపర్తి జిల్లా కార్యాలయంలో మార్క్సిస్టు మహానేత జ్యోతిబసు 15వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిబసు చిత్రపటానికి ఎం.డి. జబ్బార్, పుట్ట ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి 1996లో ప్రధాని కాగల అవకాశం లభించినా పార్టీ ఆదేశానికి కట్టుబడి ఆ అవకాశాన్ని వదులుకున్నారని అన్నారు. జ్యోతిబసు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) వ్యవస్థాపకుల్లో ఒకరన్నారు. 1964 పొలిట్ బ్యూరో సభ్యులు 9 మంది ఉంటే అందులో జ్యోతిబసు ఒకరని అన్నారు. 1977 నుండి 2000 సంవత్సరం వరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు. అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా దేశ చరిత్రలో నిలిచారని కొనియాడారు. ముఖ్యమంత్రిగా జ్యోతిబసు రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, అందులో పేద రైతులకు భూముల పంపకం, కౌలుదారుల రక్షణ చట్టం తెచ్చి గుర్తింపు కార్డులు ఇవ్వడం, పల్లె ప్రాంతాల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయటం గ్రామ గ్రామాన నిరక్షరాస్యత నిర్మూలనకు కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి, జి.ఎస్. గోపి, ఏ. లక్ష్మి, ఎం. రాజు, జిల్లా కమిటీ సభ్యులు పరమేశ్వర చారి,వనపర్తి పట్టణ నాయకులు నందిమల్ల రాములు,వెంకటేశ్వర్ రెడ్డి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో కలెక్టర్ పర్యటన

- కొత్తకోట మదనాపూర్ ఆత్మకూరు అమరచింత మండలాల్లో పర్యటన, అధికారులతో సమీక్ష

నవతెలంగాణ వనపర్తి



రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పకడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పథకాలకు అర్హుల గుర్తింపు విషయమై శుక్రవారం కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, అమరచింత మండలాల తహసిల్దార్ కార్యాలయాల్లో అధికారులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. అనంతరం పథకాలకు అర్హుల గుర్తింపు సర్వే ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించేందుకు కొత్తకోట మండల పరిధిలోని రాయిని పేట, ఆత్మకూరు మండల పరిధిలోని మూల మల్ల, అమరచింత మున్సిపాలిటీ లోని 9వ వార్డ్ లలో సందర్శించి పథకాలకు అర్హుల గుర్తింపు ప్రక్రియ ఏ విధంగా జరుగుతుందో అనే విషయాన్ని పరిశీలించారు. ఆత్మకూరు మూలమల్ల గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ, ఫీల్డ్ అసిస్టెంట్లు విధుల్లో అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం పై వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా అమలు కోసం మండల పరిధిలో వ్యవసాయేతర, నాలా భూముల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయతర భూములను గుర్తించే ప్రక్రియను చేపట్టిన వ్యవసాయ విస్తరణ అధికారులకు తహసీల్దార్, ఎంఏఓ ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ, పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆలస్యం చేయకుండా వ్యవసాయెతర భూములు, లే అవుట్లు చేసినవి, భూసేకరణ చేసినవి తదితర భూములను గుర్తించలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల జాబితాను వెంటబెట్టుకుని పంచాయతీ కార్యదర్శులు అర్హుల గుర్తింపు ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి మండలంలో ఉన్న జాబ్ కార్డుల ఆధారంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, వారి పేరు పై ఏమైనా భూమి ఉన్నదా అనే వివరాలు పకడ్బందీగా పరిశీలించాలని సూచించారు. ఉపాధి హామీ కూలీల జాబితా ఆధారంగా వారి ఆధార్ వివరాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయా లేవా చెక్ చేయాలన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఇండ్ల కోసం చేసిన సర్వే ఆధారంగా తయారుచేసిన జాబితాపై సూపర్ చెక్ చేయాలని ఆదేశించారు. అయా గ్రామాల్లో నిజంగా అద్దెకు ఉంటున్న వారి జాబితాను గుర్తించాలని సూచించారు. ఇల్లు లేని నిరుపేదలకే లబ్ధి చేకూర్చడమే ఈ పథకం లక్ష్యమని సర్వే ఆధారంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని చెప్పారు. ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిపిఓ సురేష్, తహసిల్దార్లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, వ్యవసాయ అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు నిజమైన అర్హులకు వచ్చేలా చూడాలి

- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ వనపర్తి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హత ఉన్న లబ్ధిదారులకు వర్తించే విధంగా సర్వే పకడ్బందీగా చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఆదేశించారు. జిల్లాలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వే పై శుక్రవారం సాయం త్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి నోడల్ అధికారులు, ఎంపీడీఓ లు, తహశీల్దార్లు, ఎంపీఓ లు, వ్యవసాయ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో చాలా మంది అద్దె ఇళ్లలో ఉన్నట్లు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల్లో పేర్కొన్నారని గ్రామాల్లో అన్ని కుటుంబాలు అద్దె ఇళ్ళల్లో ఉండటం సమంజసంగా లేదన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో 45 శాతం పైగా అద్దె ఇళ్ళల్లో ఉన్నట్లు చూపిస్తున్నారని అద్దె ఇళ్లలో ఉన్నట్లు చూపిస్తున్న దరఖాస్తులను ఒకటికి రెండుసార్లు పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులకు జాబితాలో చోటు కల్పించవద్దని ఆదేశించారు. రేషన్ కార్డుల సర్వే సైతం పకడ్బందీగా జరగాలని ఏమైనా సందేహాలు ఉంటే సివిల్ సప్లై అధికారిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.జనవరి 21 నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో రైతు భరోసా తీర్మానాలను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జడ్పీ సీఈఓ యాదయ్య, డి.పి.ఒసురేష్, సివిల్ సప్లై, డి.ఈ హౌసింగ్, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com



మార్క్సిస్టు మహోన్నత దిగ్గజం జ్యోతిబసు వర్ధంతి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిబసు వర్ధంతిని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్ధం పర్వతాలు మాట్లాడుతూ దేశానికి ప్రధానమంత్రిగా అవకాశమొచ్చిన పార్టీ ఆదేశానికి కంకణ బద్ధుడై పార్టీ ఆదేశానికి విలువ ఇచ్చి ప్రధానమంత్రి పదవిని వదులుకున్న ఉక్కు క్రమశిక్షణ కలిగిన గొప్ప నాయకుడని ఆయనను కొనియాడారు. 23ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించి బెంగాల్ ప్రజలతో ప్రశంసలు పొందిన మహానేత జ్యోతిబసు అన్నారు. స్వాతంత్రం కంటే ముందు రైల్వే ఉద్యోగుల పోరాటం తేబాగా ఉద్యమంలో కీలకపాత్ర పోషించి అనేక పోరాటాలు నడిపి కార్మికులను ప్రజలను చైతన్యవంతం చేసిన మహోన్నతమైన నాయకుడన్నారు. కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా 1964 నుంచి 2008 వరకు ఒక్క క్రమశిక్షణతో నిలబడ్డారు. సుమారు ఏడు దశాబ్దాల పాటు పేదల అభ్యున్నతికై రాజకీయ రంగ స్థలం మీద నిరంతరం శ్రమించి 96ఏళ్ల వయసులో నిమోనియాతో మరణించారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, నాయకులు అంతటి కాశన్న, నరసింహ, మంతటి శీను, వెంకటయ్య, శివుడు తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో జ్యోతిబసు వర్ధంతిని మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డీ.ఈశ్వర్, శాఖ కార్యదర్శి ఎం.తిమ్మ స్వామి, గోవిందమ్మ మహబూబ్ పాషా, లక్ష్మయ్య, కురుమయ్య, రాజు, సుంకన్న , భగత్, చెన్నమ్మ, చిట్టెమ్మ, ఎంకమ్మ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ-కల్వకుర్తి

మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని 12, 17, 21వ వార్డులలో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శుక్రవారం భూమిపూజ నిర్వహించే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు. 21వ వార్డులో నిధులు 25లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. డీఎంఎస్‌టీ నిధులు 89లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రెండు కోట్ల 80 లక్షలు నిధులు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం రూ.4కోట్ల 85లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కైలాసం గుట్టపై చేపట్టనున్న బ్రాహ్మణ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ ఎడమ సత్యం, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్ సైదులు గౌడ్, ముఖ్య అతిథులుగా మాజీ చైర్మన్ శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్స్ సూర్య ప్రకాష్ రావు, భోజిరెడ్డి, సౌజన్య, జనార్దన్ రెడ్డి, పద్మ, చిన్న, బి.మధు, నూనె శ్రీనివాసులు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ, నాయకులు ఇంద్రనగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

చేగువేరా స్ఫూర్తితో యువత సమాజంలోని అసమానతలపై పోరాడాలి



- జిల్లా కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చేగువేరా స్ఫూర్తితో సమాజంలోని అసమానతలపై యువత పోరాడాలని జిల్లా కలెక్టర్ రేటు ఏఓ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చేగువేరా వాలంటరీ సొసైటీ నూతన సంవత్సరం 2025 కాలామనిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం చేరే దిశగా యువత అడుగులు వేయాలన్నారు. చేగువేరా సొసైటీ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన ఆకాంక్షించారు. చేగువేరా వాలంటరీ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కొన్నాగుల పరమేష్, అజ్జపాగ సుభాష్ మాట్లాడుతూ చేగువేరా స్ఫూర్తితో చేగువేరా వాలంటరీ సొసైటీ ఏర్పాటు చేసుకొని పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని, అదేవిధంగా కేరళ వరద బాధితులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. కార్యక్రమంలో చేగువేరా వాలంటీ సొసైటీ సభ్యులు ఎస్.భాస్కర్, మధు, శ్రీను, రవి, సురేష్, జగదీష్, నాగరాజు, ఎం.శివ, హనుమంతు, శివ కృష్ణ, నాగేంద్రబాబు, మల్లేష్ ఉన్నారు.

తపాలా శాఖలో తక్కువ ప్రీమియం.. ఎక్కువ లాభం

- వనపర్తి తపాలా డివిజన్ పర్యవేక్షకులు భీమన్న



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తపాలా శాఖలో బీమా చేసుకుంటే తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం పొందవచ్చునని, బీమా చేసుకోవడం వల్ల కుటుంబాలకు చేయూత నచ్చిన వారిని అవుదామని తపాలా వనపర్తి డివిజన్ పర్యవేక్షకులు భీమన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చంద్రకల్, జొన్నలబోగూడ తపాలా కార్యాలయలలో తపాలా జీవిత భీమా మేళాను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొని మాట్లాడుతూ తపాలా శాఖ ద్వారా జీవిత భీమా, ప్రమాద భీమా అందించడం జరుగుతుందని, కేవలం రూ.599 చెల్లించి రూ.10లక్షలు ప్రమాద భీమా పొందే అవకాశం తపాలా పాలసీలో ఉందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తపాలా జీవిత భీమా ద్వారా పొదుపుతో పాటు భీమా పొందే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇంటింటికి తపాలా పొదుపు పథకాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తపాలా ద్వారా అందిస్తునామని, వీటిని ప్రతి ఒక్క రూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ఈనెల 22న ఉమ్మడి జిల్లాలో తపాలా జీవిత భీమా మేళాలు ప్రతి తపాలా కార్యాలయంలో నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. 22న ఆయా గ్రామాల తపాలా కార్యాలయాలను ప్రజలు సంప్రదించి తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం పొందే తపాలా భీమా పథకా లను చేయించుకొని కుటుంబాలకు ఆసరాగా ఉండాలని సూచించారు. కార్యక్ర మంలో తపాలా జిల్లా అధికారి సృజన్ నాయక్, సిబ్బంది మల్లేష్, గోపాల్ రావు, వనజ, సమత, షామీమ్, శశి తదితరులు పాల్గొన్నారు.


శ్రీవారి సముద్రంలో స్పీడ్ బోట్ల ప్రారంభం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం సింగవట్నం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీవారి సముద్రంలో శుక్రవారం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలకు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ, సింగవట్నం గ్రామ మాజీ సర్పంచ్‌లు ఇమ్మిడి శెట్టి వెంకట స్వామి, ఎల్లపోగు వెంకటస్వామి స్పీడ్ బోట్లను ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృషితో పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి చేసి శ్రీవారి సముద్రంలో స్పీడ్ బోట్లలో తిరిగేందుకు పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామన్నారు.

నూతన రేషన్ కార్డు వెరిఫికేషన్‌లో ఎంపీడీవో



ఉప్పునుంతల : మండలంలోని ఉప్పరపల్లి, మామిళ్ళపల్లి, దాసర్లపల్లి గ్రామాలలో శుక్రవారం మండల ఎంపీడీవో మోహన్ లాల్ రైతు భరోసా, నూతన రేషన్ కార్డులా కోసం సర్వేలో పాల్గొని ఇంటింటా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈఓ, రెవెన్యూ సిబ్బంది పాల్గొని సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బోజరాజు ప్రశాంత్



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

పట్టణానికి చెందిన న్యాయవాది బోజరాజు ప్రశాంత్‌ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ) లీగల్ సెల్, ఆర్టీఐ డిపార్ట్‌మెంట్‌లకు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కునూరు రంజిత్ గౌడ్‌లకు ధన్యవాదాలు తెలుపుతూ లీగల్ సెల్ సేవలు ప్రతి కార్యకర్తకి అందేలా, గత ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తల పైన నమోదు అయిన తప్పుడు కేసులు విచారణలో, కార్యకర్తలకి ఎటువంటి న్యాయ సహాయం చేయడంలో అయిన లీగల్ సెల్ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త లీగల్ సెల్ సేవలు వినియో గించుకోగలరని, అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్క దారి పట్టకుండా పేద ప్రజల తరుపున అండగా వుంటూ, ఆర్టీఐ చట్టం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన చేస్తూ, మానవ హక్కుల తరపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ సభ్యులు అనిల్ గౌడ్, సంతోష్, నిరంజన్, వంగల కర్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

సింగోటం జాతర రథోత్సవం.. రమణీయం

- రథాన్ని ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, కలెక్టర్
- రథోత్సవంలో పాల్గొన్న కొల్లాపూర్ సంస్థానాధిసులు సురభి ఆదిత్య లక్ష్మణరావు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సింగోటం లక్ష్మీనృసింహ స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా, స్వామివారి పూజలు ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. రథోత్సవాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. తేరును లాగేందుకు భక్తులు పోటీపడగా, రథాన్ని లాగినవారు గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని భక్తులు మార్మోగించారు. అనంతరం మంత్రి, కలెక్టర్ పూజలు చేసి రథాన్ని లాగారు. వేలాది భక్త జనసందోహం మధ్య రథచక్రాలు కదిలాయి. లక్ష్మీదేవమ్మ గుట్ట వద్ద ఉన్న శమీ వృక్షం చుట్టూ ప్రదక్షిణ చేసిన తర్వాత రథాన్ని తిరిగి యథాస్థానం వరకు లాగారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలతో రైతాంగం సంతోషంగా, లాభసాటిగా సాగు చేయాలని, తెలంగాణ రాష్ట్రం ప్రపంచ స్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు ఉండాలని స్వామివారి కృప కటాక్షం రాష్ట్రంపై చూపాలని, ప్రభుత్వానికి ప్రజలకు మంచి జరగాలని స్వామి వారిని కోరుకుంటున్నట్లు చెప్పారు. అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రథోత్సవ మహోత్సవంలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలు సంతోషాలతో జీవించాలని, జిల్లాలోని ప్రజలందరూ సోదర భావంతో ఉండాలని, జిల్లా యంత్రంగానికి ప్రజలకు మంచి చేకూరాలని సింగోటం శ్రీవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు స్వామివారిని మంత్రి, కలెక్టర్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై దేవాలయాధికారులను అడిగి తెలుసుకున్నారు. కేశఖండన, దర్శనం టికెట్ల జారీలో అధికారుల సంతకం లేకుండా టికెట్ల జారీపై దేవస్థాన అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కొల్లాపూర్ సంస్థాన రాజవంశీకులు, ఆలయ ధర్మకర్త బాలా ఆదిత్య లక్ష్మణరావు, లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

జాతర విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : మంత్రి



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ మండలంలోని సింగోటం జాతరలో భక్తులకు అసౌకర్యాలు లేకుండా అన్ని ఏర్పాట్లు అన్ని శాఖల అధికారులు ఎల్లవేళలా పర్యవేక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి మంత్రి జాతరలో ఏర్పాట్లను పర్యటించారు. మంత్రి, కలెక్టర్ జాతరలోని పలువురు భక్తులతో స్వయంగా మాట్లాడి ఏర్పాటు చేసిన వసతులు సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా ఏర్పాటు చేస్తే బాగుంటుందా అని ప్రత్యేకంగా భక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రథోత్సవానికి భక్తులు వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా వసతులను కల్పించాల్సిందిగా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. భక్తులకు ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలు, క్యూ లైన్లు, తాగునీరు జాతర పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి భక్తులకు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్య సేవలు అందించేందుకు కల్పించిన వైద్య సేవలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. 24గంటలు వైద్యు లు అందుబాటులో ఉండాలన్నారు. జాతరలో పరిసరాల పరిశుభ్రతతో పాటు ఆలయంలో పరిశుభ్రతకు సంబంధించి జిల్లా పంచాయతీ శాఖ అధికారులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. జాతరలో ముఖ్యంగా విద్యుత్తు, తాగునీరు, పారిశుధ్యంపై సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ఎక్కువ మొత్తంలో హాజరయ్యే భక్తులకు బందోబస్తును పోలీస్ అధికారులు అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం, ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ ఒక్క అధికారి తమకు విధించిన విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, కొల్లాపూర్ ఆర్డీవో, విద్యుత్ శాఖ అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు గ్రామ మాజీ సర్పంచ్ వెంకటస్వామి తదితరులు ఉన్నారు.

'సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి'



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన బొందలపల్లి గ్రామ శాఖ సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నాల్గవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడేళ్లలో ప్రజా సమస్యలపై పార్టీ చేసిన పోరాటాలను సాధిం చిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయాల్సిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు .ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాత భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొనే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజల అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలలో రైతులు మహిళలు కార్మికులు విద్యార్థులు తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయాలను ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ.రాఘవులు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, శాఖ కార్యదర్శి సురేష్, శివ కృష్ణ, సుబ్బయ్య శ్రీను, తిరుపతయ్య, రమేష్, మధు పాల్గొన్నారు.



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం, గేమ్యానాయక్ తండాలో సీపీఐ(ఎం) శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శివవర్మ మాట్లాడుతూ ఈనెల జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డిలో జరగబోయే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండని పిలుపునిచ్చారు. అదేవిధంగా గేమ్య నాయక్ తండాని ప్రత్యేక గ్రామ పంచాయతీగా గుర్తించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు రుణమాఫీ తక్షణమే ప్రజలకు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనివేడల పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.తారాసింగ్, శాఖ కార్యదర్శి బాలు నాయక్, నరేష్, చిన్న మధు, అంజి, బాలాజీ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : నాగర్‌కర్నూల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని సర్వేనెంబర్ 368 భూమిలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం చేపట్టడానికి సంబంధించి శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి రెవిన్యూ, మున్సిపల్ పంచాయతీరాజ్, డీఆర్డీఏ అధికారులతో కలిసి ప్రాథమికస్థాయిలో పరిశీలించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతి కోసం కీలకమైన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, సామాజిక చైతన్యం కల్పించే ఈ ప్రాజెక్టు, జిల్లాలో మహిళా సాధికారత దిశగా ఒక కొత్త దారిని చూపించనుందని తెలిపారు. మహిళల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చొరవలను కొనియాడుతూ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళ సాధికారిత పెంపొందించే దిశగా ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నట్లు, నాగర్‌కర్నూల్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా ఒక బలమైన వేదికగా, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక పరంగా వారి సాధికారతను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలు, ఇతర మహిళా శక్తి కార్యక్రమాలతో సంబంధం ఉన్నవారికి అనువైన వసతులను



అందించడానికి, ఈ భవనం తలపెట్టడం జరిగిందని, భవనంలో మహిళలకు ఉపాధి అవకాశాలు, శిక్షణ, సామాజిక పరమైన ప్రోత్సాహం, ఇంకా వారి సామర్థ్యాలను పెంచే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయిలో భూమి ఎంపిక కోసం సమగ్రంగా స్థల పరిశీలన చేపట్టినట్లు వివరించారు. ఈ భవన నిర్మాణం ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంతో పాటు, సామాజిక సాంస్కృతిక అంశాలపై కూడా దృష్టి పెట్టడం, వారి మనోభావాల పరిరక్షణ, మానవ హక్కుల పరిరక్షణ వంటి అంశాలను పరిగణలోకి తీసుకుంటుందని సూచించారు.ప్రభుత్వం ప్రణాళిక ద్వారా, మహిళలకు ఎక్కడైనా ఏమైనా అవరోధం లేకుండా వ్యాపారాలు ప్రారంభించడానికి, శిక్షణ అందించడానికి, వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి అనుకూల వాతావరణం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

సోలార్ పవర్ ప్రాజెక్టులకు కావాల్సిన భూముల పరిశీలన



నవతెలంగాణ-కొల్లాపూర్

గ్రామీణ ప్రాంతాల చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని కలెక్టర్ బాదావత్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాల సభ్యుల చేత సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు కొల్లాపూర్ మండలంలోని మాచినేనీ పల్లి గ్రామ శివారులో సోలార్ ప్రాజెక్టు చేపట్టడానికి కావాల్సిన భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 112, 113, 115, 116, 119లను రెవిన్యూ, విద్యుత్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రత్యేక ప్రాధాన్యతను అందిస్తోంది. ఈ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ పునరుత్పత్తి శక్తి వనరులను ప్రోత్సహించడమే కాకుండా గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం. ఈ నేపథ్యంలో కొల్లాపూర్ మండలంలోని మాచినేని పల్లి గ్రామ శివారులో 40 ఎకరాల దేవాదాయ భూమిని సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం కలెక్టర్ పరిశీలించి, ప్రాజెక్టుకు అనుకూలమైన భౌగోళిక పరిస్థితులు, భూమి వినియోగం సామర్థ్యాన్ని ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ అధికారులతో చర్చించారు. ఈ ప్రాజెక్టు కోసం దేవాదాయ ఆధీనంలోని భూములను గుర్తించేందుకు కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందులో వినియోగం లేని ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, దేవాదాయ భూములు, ఫారెస్ట్ భూములు, స్వంత భూములు సేకరించనున్నట్లు తెలిపారు. భూమి యాజమాన్యాలు ముందుకు వచ్చినప్పుడు అవసరమైన అనుమతులను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.స్వయం సహాయక మహిళా సంఘాలు ఈ ప్రాజెక్టుకు కీలక భాగస్వామ్యంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని, ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన నిధుల కోసం చిన్న సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు, జిల్లా సమాఖ్యల సాయంతో నిధుల సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. అదనంగా, ప్రాజెక్టు అమలుకు అవసరమైన సాంకేతిక శిక్షణలు మహిళా సంఘాలకు అందిస్తామని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఉత్పత్తి అయ్యే సోలార్ విద్యుత్‌ను సమీపంలోని సింగోటం గ్రామంలోని 220/33 కేవీ సబ్ స్టేషన్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందని, విద్యుత్ గ్రిడ్ అనుసంధానానికి అవసరమైన సాంకేతిక వివరాలు, బడ్జెట్, ఇతర అంశాలపై విద్యుత్ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. విద్యుత్ ఉత్పత్తి డిమాండ్ పెరుగుతుండటంతో, ఈ ప్రాజెక్టు ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా, విద్యుత్ అవసరాలను తీర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో, విద్యుత్ శాఖ అధికారులు, తహసిల్దార్ తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి వర్క్‌షాప్ బ్రోచర్ విడుదల

నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో ఈ నెల 25న నిర్వహించనున్న జాతీయస్థాయి వర్క్‌షాప్ బ్రోచర్‌ను ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న కార్యక్రమాలు, కళాశాల అభివృద్ధి గురించి చర్చించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కళాశాలలో అధ్యాపక బృందంతో కలిసి బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ చైర్మన్, కన్వీనర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ గణిత శాస్త్రం పాత్ర, ఆవిష్కరణలపై జాతీయస్థాయిలో వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ కళాశాలలు, విశ్వవిద్యాలయాల నుంచి అధ్యాపక సభ్యులు, పరిశోధనా స్కాలర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాలలో పనిచేస్తున్న నిపుణులు హాజరవుతున్నారని, ఈ వర్క్‌షాప్‌లో ప్రముఖ వక్తలచే నిపుణుల ఉపన్యాసాలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, చర్చలు, ఆచరణాత్మక సమస్య పరిష్కార కార్యకలాపాలు జరుగుతాయని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యే వారు ఈ నెల 24వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఫ్యాకల్టీ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100, విద్యార్థులకు రూ.50 ఉంటుందని, ఆన్‌లైన్ 9866266010 నంబర్‌కు లేదా https://forms.qle/QMnU4AAXwMoZmM6F లింక్‌ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకో వాలని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, మహేశ్వర్ జి.మనోజ్ ప్రకాష్ బాబు ప్రవళిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.





నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో నవతెలంగాణ-2025 క్యాలెండర్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవతెలంగాణ దినపత్రిక ప్రజలకు అండగా ఉంటూ తప్పొప్పులను నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తుందన్నారు. అనంతరం వారు తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం రెవెన్యూ సిబ్బందిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తమ అవసరాల కొరకు కార్యాలయానికి వస్తే 15 రోజుల్లోపు వారి సమస్యను పరిష్కరించాలని అలా చేయకుంటే ఎటువంటి వారైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేటి నుంచి తహసిల్దార్ కార్యాలయంలో ప్రతిరోజు కార్యాచరణ నమోదు చేయాలని, అందుకోసం అర్హత కలిగిన ప్రత్యేక వ్యక్తిని నియమిస్తానని తెలిపారు. నెలకు ఒకసారి కార్యాలయ పనితీరును తాను పరిశీలిస్తానని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సంబంధిత అధికారులు వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని మంచాలకట్ట, మల్లేశ్వరం గ్రామంలో ఎండాకాలం తాగునీటికి ఇబ్బంది కలుగుతుందని తెలుసుకుని ఆ సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ బాన్సీలాల్, తహసీల్దార్ ఎస్.జయంతి, ఎంపీడీవో దేవేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మధుగం నరసింహ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, మాజీ సర్పంచ్ స్వర్ణ రామాన్ గౌడ్, మాజీ ఎంపీపీ గోవింద్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్, లింగంపల్లి మాజీ సర్పంచ్ గోపినాయక్, నాయకులు నాగిరెడ్డి, కొట్టం కురుమయ్య, నిరంజన్, రఘు, డబ్బ గోవిందుఉన్నారు.

రఘు కుటుంబానికి మంత్రి పరామర్శ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం కుడికిల్ల గ్రామంలోని గుండెపోటుతో మరణించిన జేఎల్‌ఎం రఘు కుటుంబ సభ్యులను మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించి ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏమైనా సహాయం చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే జేఎల్‌ఎం రఘు సతీమణికీ ఆర్థిక సహాయం అందజేశారు.


ఆరోగ్యానికి మొదటి మెట్టు విజయవంతం



నవతెలంగాణ-బిజినేపల్లి

మండల పరిధిలోని గంగారం గ్రామంలో సోషల్ రెస్పాన్సిబిలిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యానికి మొదటి మెట్టు అనే అంశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా గంగారం గ్రామ ఉన్నత పాఠశాల, గ్రామ గ్రంథాలయ పరిసర ప్రాంగణాలను చెత్త చెదారం లేకుండా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఎస్ఆర్ఏ సభ్యులు గత కొన్నేళ్లగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు. శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఏ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు రమేష్, సభ్యులు రమేష్, కృష్ణ, శివకుమార్, హేమంత్, శేఖర్, ఆంజనేయులు, శివకుమార్, చంద్రశేఖర్, మోహన్, శ్రీకాంత్, లవకుమార్, విష్ణు, బాబు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రధానం



కోడేరు : మండల కేంద్రంలో సంక్రాంతి సందర్భంగా ఉమ్మడి జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బహుమతులు షీల్డ్, అమౌంట్‌ను అందజేస్తున్న దాతలు మొదటి బహుమతి దాత దూరెడ్డి బ్రదర్స్ రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మొదటి బహుమతి విజేత ఖేలో ఇండియా అచ్చంపేట టీం, రెండవ బహుమతి దాత పుట్ట రాముడు, రెండో బహుమతి విజేత కోడేరు, మూడో బహుమతి దాత బి.మల్లేష్, మూడవ బహుమతి విజేత పీవీఆర్ క్లబ్ కంచిరావుపల్లి టీంలకు బహుమతులను ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా నిర్వహించే పోటీలకు సరైన మైదానం లేక ఇబ్బంది పడుతున్నామని కోడేరు మండల కేంద్రంలో మైదానాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు.

రైతు భరోసా సర్వేలో అధికారులు

ఉప్పునుంతల : మండలంలోని పీరాట్వానిపల్లి, పెనిమెళ్ల, వెల్టూరు గ్రామాలలో నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌ను రైతు భరోసా సర్వేలో మండల అధికారులు గ్రూప్ సిబ్బంది సర్వేలో పాల్గొని గుర్తిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి, సూపర్వైజర్ రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ చందు నాయక్, ఎమ్మార్వో ప్రమీల, ఆర్ ఐ సుజాత, సర్వేయర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
శనివారం | జనవరి 18, 2025 | www.navatelangana.com

ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

• షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు నారాయణపేట షీ టీం పోలీసులు ఆత్మరక్షణ గురించి, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమతంగా ఉండాలి, శరీర దారుఢ్యం, చదువుపై శ్రద్ధ, ఉన్నత ఉద్యోగాలు ఎలా సాధించాలి, క్రమశిక్షణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి కరాటే పై శ్రద్ధ వహించడం వల్ల శరీర దారుఢ్యం తో పాటు మంచి క్రమశిక్షణ అలవడుతుందని, ఆపద సమయంలో అపరిచిత వ్యక్తుల నుంచి ఎలా రక్షణ పొందావచ్చునని తెలిపారు. చదువుపై శ్రద్ధ కనబరిచి బాగా చదువుకోవాలని అన్నారు. కరాటే నేర్చుకోవడం వలన శారీరం దృఢంగా ఉంటుందని తెలిపారు. కష్టపడి బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, తల్లిదండ్రులకు, గురువులకు పేరు తీసుకురావాలని కోరారు. ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానం పెరిగి నందున సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగి పోయారని ప్రతిరోజు ఏదో ఒకచోట సైబర్ నేరం జరుగుతుందని , నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరగాలు చూపే ఉచితలకు, అత్యాశలకు గురికారాదన్నారు. ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

• మండల ప్రత్యేక అధికారి ఉమాపతి



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల దంఖాస్తులు పొందుపరిచిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తిం చాలని మండల ప్రత్యేక అధికారి ఉమాపతి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీ పల్లి నిల్ గుర్తి గ్రామాలలో నూతన రేషన్ కార్డుల జారీ , రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు , ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా పథకాల సర్వేల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలను ప్రజలు సహకరించాలని సూచించారు. సర్వేను నిర్దేశించిన ప్రకారం పూర్తి చేసి గ్రామసభలు నిర్వహించాలని సూచించారు . సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతయుతంగా పనిచేసే సర్వే ప్రక్రియను సజవుగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన : తహసీల్దార్



నవ తెలంగాణ - ఊట్కూర్

వివరాల గుర్తింపునకు క్షేత్రస్థాయిలో సర్వే ద్వారా పరిశీలించడం జరుగుతుందని తహసీల్దార్ చింతా రవి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు.. రైతు భరోసా పథకంపై జరుగుతున్న సర్వే శుక్రవారం మండలంలోని వల్లంపల్లి గ్రామంలో రైతు భరోసా పథకంలో భాగంగా ఫీల్డ్ సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో క్షేత్రస్థాయిలో వెళ్లి వివరాలను గుర్తించడం జరుగుతుందన్నారు. సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులైన వారిని ఎంపిక చేయాలని తదితర అంశాలపై సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వేర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ భూమిని కాపాడాలని..
తహసీల్దార్‌కు వినతి



నవ తెలంగాణ - ఊట్కూర్

శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కు సంబంధించిన భూమిని కొందరు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని వారి నుంచి భూమిని రక్షించాలని కోరుతూ ఓబ్లాపూర్ గ్రామస్తులు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చింతా రవికి వినతిపత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబ్లాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 20 లో పల్లి కుంట శివారులో ఉన్న ఎకరాలు 5.23 కుంటలలో గ్రామస్తులందరూ గత 50 సంవత్సరాలు నుంచి సాగు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ భూమిని కొంత మంది దళారులు అక్రమంగా గ్రామస్తుల అభిప్రాయాలు లేకుండానే అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లు గ్రామస్తుల దృష్టికి వచ్చిందని ఆరోపించారు. ఓ బ్లా పూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయానికి భూమి చెందినట్లు చూడాలని భూమికి సంబంధించిన వివరాలను తహసీల్దార్ కు అందజేసినట్లు పేర్కొన్నారు. భూమిపై భవిష్యత్తులో అక్రమాలు వివాదాలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓ బ్లా పూర్ గామ పెద్దలు, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి'

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డు సర్వే భాగంలో ప్రభుత్వం అరులు అయినా అందరికీ రేషన్ కార్డు మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు వేణుగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కులగణన సర్వే లో ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకున్న వారికి మాత్రమే రేషన్ కార్డులు సర్వే చేయడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వలస వెళ్లిన కూలీలకు నూతన రేషన్ కార్డు దరఖాస్తు చేసు కునేందుకు అవకాశం ఇచ్చి వారికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు.

కబడ్డీలో మొదటి, రెండో స్థానంలో మల్లికార్జునయూత్

నవతెలంగాణ - మరికల్



స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల భాగంగా, యువక మండలి యువజన వారోత్సవాలు భాగంగా మరికల్ మండల కేంద్రంలో జెడ్పీ. హెచ్. ఎస్. గ్రౌండ్ ఆవరణలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్లో మరికల్ కురువ గేరి శ్రీ మల్లికార్జున యూత్ మొదటి స్థానం, రెండవ స్థానం క్రీడల్లో మా టీం రాణించి, గ్రామానికి ,మండలానికి కబడ్డీ పోటీలో మొదటి రెండు స్థానాలు గెలవడం ఎంతో సంతోషంగా ఉందని మల్లికార్జున యూత్ నాయకులు నవీన్ సాయి సంతోషం వ్యక్తం చేశారు. యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , బజరంగ్ దళ్ అధ్యక్షులు కుసూరు రవి, కుమ్మరి రాజు, మరికల్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, జె మల్లయ్య, రాచాల భీమరాజు, గౌడప్పల గోవర్ధన్, ఆంజనేయులు, నాగరాజు, ప్రకాష్, బీరప్ప, ఎల్లప్ప కురువ కుల పెద్దలు, అఖిలపక్ష నాయకులు, తదితరు కృతజ్ఞతలు తెలిపారు.

కూడుపెట్టని కులవృత్తి..!

• కులవృత్తికి దూరం..
• దయనీయ స్థితిలో వడ్రంగిలు
• ఇతర పనులపై మొగ్గు
• ప్రభుత్వం పరికరాలకు సబ్సిడీ రుణాలందించి ఆదుకోవాలి





నవ తెలంగాణ - ఊట్కూర్

కులవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వడ్రంగులకు పనులు లేక కుటుంబాల పోషణ భారమై.. ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో వడ్రంగులు దయనీయ స్థితిలో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి. గతంలో రైతులకు వడ్రంకులకు విడదీయలేని బంధం ఉండేది ప్రస్తుతం దీనికి భిన్నంగా మారిపోయిందని వడ్రంగులు , రైతులు పేర్కొం టున్నారు. వ్యవసాయం పనులలో యంత్రాలు రావడంతో వడ్రంగులకు పనులు లేకపోవడంతో రైతులకు వడ్రంగులకు బంధం దూరమైంది. ఒకప్పుడు వ్యవసాయం చేయాలన్న వాటికి కావలసిన నాగలి, గుణక తదితర పనిముట్లు తయారు చేసేవారు. ప్రస్తుతం ఈ పరిస్థితి కనుమరుగైందని వడ్రంగిలు పేర్కొంటున్నారు. మండలంలో దాదాపు 550 కుటుంబాలు ఉంటాయి . వీటిలో దాదాపు 500 మంది దాకా ఆధార్ కార్డులు కలిగిన వారు ఉంటున్నట్లు తెలుస్తోంది. గతంలో కుల వృత్తి పనిచేసేవారు దాదాపు 300 మంది ఉండేవారు. ప్రస్తుతం దాదాపు 40 నుంచి 50 కుటుంబాలు కుల వృత్తులు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. హైదరాబాద్ ,మహబూబ్ నగర్ , మక్తల్ , నారాయణపేట తదితర ప్రాంతాల్లో దాదాపు మండల వ్యాప్తంగా కులవృత్తిని విడిచిపెట్టి 100 నుంచి 150 మంది వరకు ఇతర పనులైన మెకానిక్, కార్ డ్రైవర్ , మేస్త్రి లుగా, రోజు వారి కూలీ పనులు చేస్తుండగా మరి కొంతమంది చిరు వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి. రెడీమేడ్ వ్యవసాయ యంత్రాలు పరికరాలు మార్కెట్‌లో రావ డంతోనే తమ కులవృత్తికి దూరమయ్యామని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సబ్సిడీ యంత్రాలు గాని రుణాలు కానీ అందకపోవటంతో వేరే పనులపై దృష్టి సారించినట్లు వడ్రంగి కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు, వడ్రంగుల బంధం దూరం..

ఒకప్పుడు వడ్రంగులకు రైతులకు విడదీయలేని బంధం ఉండేది. పంటలు సాగు చేయాలంటే వడ్రంగులు చేసే వ్యవసాయ పనిముట్లు ఎంతో అవసరం ఉండేది . తొలిసారి చినుకులు పడే వరకు వడ్రంగులు పనుల్లో నిమగ్నమయ్యేవారు. ఉదయం అయితే చాలు బడిసె , సుత్తి రంపం తదితర పనిముట్లు చేతబట్టి నాగలి , గుణక లాంటి వ్యవసాయ పనిలో పనికొచ్చే పనిముట్లు తయారు చేసేవారు. ప్రస్తుతం గతంలో ఉన్న పరిస్థితికి భిన్నంగా మారిపోయిందని వడ్రంగిలు, రైతులు పేర్కొంటున్నారు . పొలంలో దుక్కి దున్నే దగ్గర నుంచి పంట కోసే వరకు అన్ని ట్రాక్టర్లు నాగిల్లు తదితర యంత్రాలు మార్కెట్ లో రావడంతో రైతులు అటువైపు అడుగులు వేయడంతో అనుకున్న స్థాయిలో పనులు లేకపోవడంతో వడ్రంకుల పరిస్థితి దయనీయంగా మారింది. గతంలో రైతులకు కావాల్సిన నాగలి, గొర్రు , గొడ్డలి , కొడవలి, ఎడ్లబండ్లు వాటికి సంబంధించిన చక్రాలు తదితర పనిముట్లు వడ్రంగులు తయారుచేసి ఇస్తే రైతులకు పంట చేతికి వచ్చిన తర్వాత ఇంత అని లెక్క చేసి అంత విలువ చేసే ధాన్యం లేదా డబ్బులు ఇచ్చేవారు. ఇచ్చిన డబ్బులు వచ్చిన ధాన్యంతో వడ్రంగుల కుటుంబాలకు సరిపోయేవి కొంత డబ్బులు జమ చేసి పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి ఎ గ్రామంలో కనిపించడం లేదు. గతంలో పనులు పుష్కలంగా ఉండడంతో వడ్రంగి జీవితాలు సాఫీగా సాగేవి ప్రస్తుతం మార్కెట్‌లో వ్యవసాయానికి సంబంధించిన యంత్రాలు రావడంతో వడ్రంకులకు కొంత మేరకు కుల వృత్తి లేకుండా పోయిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. తప్పని పరిస్థితులు తమ వృత్తిని నమ్ముకుని కొన్ని కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. మరి కొంతమంది కులవృత్తితో వారికి భవిష్యత్తు లేదని తెలుసుకొని ఇతర పనులు చేసుకుని కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఏర్పడింది. కొంతమందికి కొంత భూమి ఉండడంతో వడ్రంగి పనిలో లాభం లేకపోవడంతో వారు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

అనారోగ్యాల పాలు..

వడ్రంగి పనులు చేస్తుండడంతో అనారోగ్యాల పాలయ్యే అవకాశం లేకపోలేదని వడ్రంగిలు పేర్కొంటున్నారు. వడ్రంకులకు పనులు చేసినప్పుడు పొట్టు దుమ్ముతో దగ్గు ఆయాసంతో పాటు పనులు చేసేటప్పుడు కంటి దృష్టి ఎక్కువగా పెట్టడంతో కంటి చూపు పై ప్రభావం పడి కంటి చూపు మందగించడం జరుగుతుందని, కూర్చొని పని చేయడంతో వెన్నెముక,మోకాళ్ళ నొప్పులు వంటి రోగాలు సంభవించే అవకాశం ఉంది. పనులు చేసేటప్పుడు చేతులు కాళ్లకు గాయాలయ్యే పరిస్థితులు లేకపోలేదు.

గ్రామాల నుంచి పట్టణాల వైపు..

గ్రామాల్లో సరిగా పనులు లేక వడ్రంగిలు హైదరాబాద్, మహబూబ్ నగర్ , మక్తల్ , నారాయణపేట మరికల్ తదితర పట్టణాలకు వెళ్లి వేరే పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతో జీవనం కొనసాగిస్తున్నారు. మరి కొంతమంది సొంతంగా దుఖనాలు పెట్టుకొని వాటిలో తలుపులు కిటికీలు డైనింగ్ టేబుల్ బే ట్స్ లు తదితర వాటిని యంత్రాల సహాయంతో తయారుచేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. మరికొందరూ గ్రామాలలో ఉండి తమ ఇంటి దగ్గరనే కులవృత్తులను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం వడ్రంగి లకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరుతున్నారు.

పని తగ్గింది..



రెడీమేడ్ పరికరాలు వచ్చినప్పుడు వడ్రంగి కులస్తులకు పనులు తగ్గిపోయాయి. ఎడవల్లి గ్రా మంలో గతం లో 10 కుటుం బాలు పనులు చేసేవారు ప్రస్తుతం మూడు కుటుంబాలు మా త్రం వడ్రంగి పనులు చేస్తున్నారు. ప్రభుత్వం వడ్రంగి పనులకు కావలసిన పరికరాలను సబ్సిడీపై అందించాలని, సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

– ఐన్రేష్ వడ్రంగి, ఎడవల్లి గ్రామం

సబ్సిడీపై పరికరాలు అందించాలి..



మార్కెట్‌లో కిటికీలు తలుపులు వ్యవసానికి సంబంధించిన తదితర పరికరాలు రెడీమేడ్‌గా రావ డంతో పనులు తగ్గిపోయాయి. ప్రభుత్వం స్పందించి వడ్రంగి పనుల నిమిత్తం కోసం కరెంట్ సబ్సిడీ ఇవ్వాలని, బ్యాంక్ ద్వారా రుణాలు అందిం దిచాలి. సబ్సిడీ యంత్రాలు పంపిణీ చేసి వడ్రంగిలను ఆదుకోవాలి.

– గంగాధర్ చారి (గంగు), ఊట్కూర్

ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి : సీపీఐ (ఎంఎల్)



నవతెలంగాణ - నారాయణపేట

అన్ని అర్హతలు ఉన్నా కోటకొండ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసి.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. కృష్ణారెడ్డి అన్నారు. కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని గురువారం నుంచి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా శుక్రవారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ ధర్నా కార్యక్రమానికి 2వ రోజు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు చెన్నారెడ్డి అధ్యక్షత వహించగా ధర్నాకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కిష్టారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నారాయణపేట మండలంలోనే పెద్ద గ్రామమైన కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చుట్టూ ప్రక్కల గల 15, 20 గ్రామాలకు కేంద్ర బిందువుగా కోటకొండ గ్రామం వుంటుందని, గ్రామంలో చాలా కాలం క్రితం నుంచి హైస్కూల్,ఎస్బీఐ బ్యాంకు, ప్రాథమిక వైద్యశాల (పీ.హెచ్.పీ.), ఆయుర్వేదిక్ వైద్యాలయం, పశువైద్యశాల, విద్యుత్ సబ్‌స్టేషన్, టెలిఫోన్ ఎక్ఛేంజ్, పోస్టాఫీస్, పాత సింగిల్ విండో (పీ.ఏ.సీ.ఎస్.) కేంద్రం, భారీ ఎత్తున జరిగే వారాంతపు సంత వ్యాపారానికి అన్ని రకాల అనుకూలతలు కలిగిన రోడ్డు రవాణా వసతి కలిగి ఉందన్నారు. భిన్న రాజకీయ అభిప్రాయాలు కలిగిన రాజకీయ పార్టీలు, వాటి మధ్య ఘర్షణ, ఐక్యతతో ఎంతో చైతన్యవంతమైన గ్రామం. ఒక మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు కలిగిన గ్రామం అన్నారు. సామరస్యత, సహకారం మెండుగా కలిగిన గ్రామం అని మండలంగా ఏర్పాటు అయితే ఒక ఆదర్శ మండలంగా ఉంటుందనుటలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోటకొండ గ్రామ ప్రజల కోరిక మాత్రమే కాదు. చుట్టుపక్కల 15, 20 గ్రామ ప్రజలందరి ఆకాంక్షా అన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ చొరవతో కోటకొండ మండల సాధన సమితి అన్ని పార్టీల ప్రాతినిధ్యంతో ఏర్పాటై 2023 మే 10వ తేదీ నుంచి అక్టోబర్ 11వ తేదీ వరకు 155 రోజులుగా కోటకొండ గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రిలే దీక్షలు కొనసాగించినట్లు తెలిపారు. మండల సాధన ఉద్యమంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ భాగస్వామ్యం కూడా ఉందని, కాంగ్రెస్ నాయకులు కుంబం శివకుమార్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందరూ ఏదో రూపంలో దీక్షలోనూ పాల్గొన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మండలం గా ఏర్పాటు చేయించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉంటుందని ఆరోజు చెప్పడం జరిగిందని, స్వయానా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట ఎన్నికల బహిరంగ సభలో కోటకొండ , గార్లపాడ్ , కాన్ కుర్తి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిందని స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి , కాంగ్రెస్ నాయకులు శివకుమార్ రెడ్డి కి సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ పార్టీ గా పదే పదే గుర్తు చేస్తూ వస్తున్నాం. వారు మండలం ఏర్పాటు అవుతుందని చెప్తూ వస్తున్నారే తప్పా స్పష్టమైన హామీ లేదనేది స్పష్టంగా అర్థం అయితున్నదన్నారు. 11 కొత్త మండలాలు 200 గ్రామ పంచాయతీలకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లుగా వార్తలు వచ్చాయని, పేట నియోజకవర్గంలోని ఈ మూడు గ్రామాలు కోటకొండ, గార్ల పాడ్, కాన్ కుర్తి పరిస్థితి ఏంటి ? సుదీర్ఘంగా పోరాటం చేసింది. తప్పక మండలాలు అవ్వాలని ఉద్దేశంతోనే వాటిని ఈ 11 మండలాల జాబితాలో చేర్చాలని సీపీఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ కోరుతున్నదని ఆయన అన్నారు. కోటకొండ మండల ఏర్పాటుకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణంగా మద్దతుగా ఉంటుందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము, డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, జిల్లా నాయకులు సలీం, యాదగిరి, రాము, విజయలక్ష్మి, కాలేశ్వర్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, మాస్ లైన్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

లంచం ఇస్తేనే ఫైలు ముందుకు ..

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని లంకాల గ్రామానికి చెందిన సంఘం బండ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధిత రైతులు తమకు రావాల్సిన నష్టపరిహారం డబ్బులు ఇదివరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని భూసేకరణ కార్యాలయంలో సంబంధిత అధికారులను కలవడానికి లంకాల గ్రామ రైతులు వస్తే సంబంధిత అధికారి అందుబాటులో లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ బాధలను తెలుపుతూ సంబంధిత అధికారులు తమకు రావలసిన నష్ట పరిహారం రావాలంటే లంచం ఇస్తేనే ఫైలు కదులుతుందని సంబంధిత అధికారులు ఖరాకండిగా చెబుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు తమ గ్రామాలకు వచ్చిన అధికారులకు వారికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అయిన ప్రభుత్వం నుంచి వచ్చే నష్ట పరిహారం ఇదివరకు ఇప్పించలేదని అన్నారు. కలెక్టర్ స్పందించి ఇకనైనా భూములు కోల్పోయిన రైతులకు రావలసిన నష్టపరిహారం వెంటనే వచ్చేటట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

తహసీల్దార్‌కు సన్మానం



నవతెలంగాణ - క్రిష్ణా

క్రిష్ణా మండల నూతన తహసీల్దారుగా బాధ్యతలు చేపట్టిన బీ వెంకటేష్ ను మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు సన్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన్ని యూత్ కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్ , యువజన కాంగ్రెస్ మండల నాయకులు షేక్ సర్ఫరాజ్, సుదర్శన్, వాకిటి బాబు, ఖాజా, కోర్బన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల్లో అర్హులను గుర్తించాలి

• మండల ప్రత్యేక అధికారి డీఈఓ రమేష్ కుమార్



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితా ఈ నెల 23 నుం నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం తిమ్మాజీపేట మండలంలోని మరికల్, ఇప్పలపల్లి, పుల్లగిరి, తిమ్మాజిపేట గ్రామాల్లో కొనసాగుతున్న లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26న ప్రారంభించనున్నందున ఇందుకు సంబంధించిన ఈ నాలుగు ప్రతిష్టాత్మక పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో గ్రామాల ప్రజలకు ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని సూచించారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవెన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు అధికారులు సాగు యోగ్యంకాని భూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించి గుర్తించాలన్నారు. సందర్శనలు నిర్వహించిన అనంతరం ఈ నెల 23 ,24 తేదీల్లో నిర్వహించే గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరీకి రూపొందించిన లబ్ధిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి వ్యవసాయ విస్తరణ అధికారులు ఉన్నారు.

నవోదయ పరీక్ష కు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో శనివారం జరిగే జవహర్ నవోదయ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. పరీక్షకు 696 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పరీక్ష ఉంటుందని సూచించారు. పరీక్ష కేంద్రానికి గంట ముందు విద్యార్థులు చేరుకోవాలని తెలిపారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గద్వాల, అయిజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సి పాలిటీలకు మంజూరైన నిధులు, వాటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో చేపడుతున్న అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన స్టోరేజ్ రిజర్వాయర్, నీటి సరఫరా పైప్ లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. 15వ ఫైనాన్స్, సీఎం అష్యూరెన్స్ ఫండ్, జనరల్ ఫండ్ ఇతర మున్సిపల్ నిధులతో ఇప్పటికే చేపట్టిన చేపట్టిన పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పథకం కింద మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్మాణపు పనులకు శంకుస్థాపనకు సిద్ధం చేయాలన్నారు. గద్వాల ఆడిటోరియం పనులను పూర్తి చేయాలని, మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్ వంటి పనులను పూర్తి చేయాలన్నారు. జనరల్ ఫండ్స్ ద్వారా మున్సిపల్ సిబ్బంది వేతనాలు, ఎలక్ట్రిసిటీ చార్జీలను వారం రోజుల్లో చెల్లించాలన్నారు. సీఎం అస్యూరెన్స్ మిగులు నిధులతో సమ్మర్ వాటర్ ప్లాన్ క్రింద వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులను చేపట్టాలన్నారు.స్వచ్ఛ భారత్ నిధులతో అవసరమైన చోట్ల పబ్లిక్ టాయిలెట్లు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పారదర్శకంగా రెండు రోజులలో పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ ఈ ఈ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



నవతెలంగాణ - మల్దకల్

సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కులను మాజీ జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ, మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్. కేశవ్‌లు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, అనంతపురం రాముడు, జలీల్, ఓబులోనిపల్లి పరుశరాముడు, బంగీ నవీన్, జంగం శేఖరయ్య, జమ్మన్న తదితరులు ఉన్నారు.

విలీన సభను జయప్రదం చేయండి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీం భాష



నవతెలంగాణ - గట్టు

ఈ నెల18న కొత్తగూడెంలో జరిగే ఐఎఫ్‌టీయూ విలీన సభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు హలీం భాష కోరారు. శుక్రవారం పగలపర్తిలోని పెంచికలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుగుణంగా కార్మికుల శ్రమ దోపిడీ విచ్చలవిడిగా కొనసాగిస్తున్నాయని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ నాలుగు లేబర్ కోడ్‌ల ఉపసంహరణ, ఉద్యోగ ,ఉపాధి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవ సరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా ఈ నెల18న కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టీయూలు సంయుక్తంగా చర్చలు జరుపుకొని విలీనానికి సిద్ధమైన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విలీన సభను కొత్తగూడెం క్లబ్లో ఈ నెల 18 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి విలీన సభను సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో, మోటార్ కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికులు, ఇతర అన్ని విభాగాల కార్మిక సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, పర మేష్, పరుశరామ్, అంజి, పరుశరాముడు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరిదేవి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- బీఆర్ఎస్ నాయకులు బాసుహనుమంతు నాయుడు



నవతెలంగాణ - గట్టు

చౌడేశ్వరిదేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతనాయుడు వేడుకున్నారు. శుక్రవారం మండలంలోని పెంచకలపాడు గ్రామంలో చౌడేశ్వరి దేవి జాతర సందర్భంగా నిర్వహించిన వీంబ్రహ్మంగారి నాటకం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వీర బ్రహ్మంగారి నాటకం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. నేడు ప్రతి పల్లెలోని ప్రతి ఇంటిలో టీవీ,ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ తప్పనిసరిగా మారిందని, దీంతో నాటి జానపద కళలపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోతుందన్నారు. గ్రామ జాతర సందర్భంగా గ్రామంలో ప్రదర్శనలు చేసి, కళాకారులు, కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఎప్పుడూ సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. అంతకుముందు బాసు హనుమంతు నాయుడుకి స్వాగతం పలికి పార్టీ నాయకులు, గ్రామస్తులు పూల మాల, శాలువాతో ఆయన్ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంగడి బసవరాజ్, నూరు పాషా, నరసింహులు, ఎస్.రాము నాయుడు, టీఆర్ఎస్ వెంకటేష్, కొళాయి భాస్కర్, తిమ్మప్ప గౌడ్, బాసు గోపాల్, కంగారు తిమ్మప్ప, వాల్మీకి నాగరాజు, రాయపురం వీరేష్, భీమన్న, రవి, పొగాకు ఈరన్న, సిద్దు, లోకేష్, రాజు, లక్ష్మన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లాలోని టీజీ బీసీ స్టడీ సర్కిల్‌లో డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఎస్. ఎస్. సీ, ఆర్ ఆర్ బీ , బ్యాంకింగ్ సేవల్లో వందరోజులు ఉచిత కోచింగ్ ఇవ్వనున్నట్లు టీ . జీ.బీ.సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోచింగ్‌కు బీసీ విద్యార్థులకు 75శాతం, ఇతర విద్యార్థులకు 25శాతం రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ నెల 20 నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్‌లైన్ వెబ్సైట్ www.tgbcstudycircle.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 15 నుంచి కోచింగ్ తరగతులు ప్రారంభం చేయనున్నట్లు, కోచింగ్ అనంతరం స్టడీ మెటీరియల్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వయోపరిమితి 39 సంవత్సరాలు ఉండి, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50 లక్షల లోపు ఉండాలని, పట్టణ ప్రాంత వాసులకు రూ.2.00 లక్షల లోపు ఆదాయం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 08546-293022, సెల్ నెంబర్ 9985434941ను సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్ర మహాసభలను..
జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకట స్వామి ప్రజలకు, కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐ(ఎం)) నాలుగవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయన్నారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్స రాలలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు అదే సందర్భంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొనే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజల అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, ఏడవ గ్యారెంటీగా హామీ ఇచ్చిన స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్యం అమలులో బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. హామీల అమలు విస్మరించి ప్రజాస్వామిక హక్కులపై నిర్బంధాలు కొనసాగిస్తే గత బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని అన్నారు. ఈ మహాసభలలో రైతులు , మహిళలు, కార్మికులు, విద్యార్థులు తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయాలను ప్రజల ముందు ఉంచు తామని తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు రాష్ట్ర నాయకత్వం హాజర వుతున్నారని అన్నారు. 25న జరిగే బహిరంగ సభకు జోగు లాంబ గద్వాల జిల్లా నుంచి కూడా ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, ఉప్పేర్ నరసింహ, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ కుమార్ , కార్మికులు చందు నాయక్,వెంకటన్న , రాజేష్ , తిరుపతి పాల్గొన్నారు.

ఫిబ్రవరి 7న లక్షడప్పులు..వెయ్యి గొంతులు..
కళాప్రదర్శనను జయప్రదం చేయండి

- రాష్ట్ర కో ఆర్డినేటర్ డప్పు స్వామి



నవతెలంగాణ - ధరూర్

ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లోని అంబే ద్కర్ సచివాలయం ఎదుట నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కళా ప్రదర్శనను జయప్రదం చేయాలని రాష్ట్ర కో ఆర్డినేటర్ డప్పు స్వామి, జోగులాంబ గద్వాల ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగలు కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు.. లక్ష డప్పులు వెయ్యి గొంతులు రాష్ట్ర కో ఆర్డినేటర్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జీ డప్పుస్వామి నేతృత్వంలో ఉమ్మడి మహాసబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు రథ యాత్ర 11వ రోజు ధరూర్ మండలంలోని ఉప్పేర్, నెట్టెంపాడు,గుడ్డెం దొడ్డి, ద్యాగదొడ్డి, నెట్టెం పాడు, నీలహళ్లి, పాతపాలెం, గంగన్ పల్లి, అల్లపాడు గ్రామాలలో కొనసాగింది. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ నడిబొడ్డున అంబేద్కర్ సచివాలయం ముందు నిర్వహించబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శన విజయవంతం చేసేందుకు తెలంగాణ ఉద్యమకళాకారుడు పాము నాగులు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు నీలహళ్లి చరణ్ మాదిగ, భువనగిరి మానస తమ ఆట పాట మాటలతో ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతులు మహా ప్రదర్శనకు ప్రతి గ్రామంలోని ఇంటి నుంచి తన సొంత ఖర్చులతో డప్పులు కొను క్కొని మహా ప్రదర్శనకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్యాం వెంకటన్న, చింతరేవుల ఆంజినేయులు, రంగస్వామి, చింతోంవుల రాముడు, షూటింగ్ ఆంజినేయులు, జంబయ్య, సాయిలు , నెట్టెంపాడు శివ,నాగరాజు, డప్పు కళాకారుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ల రికవరీ.. యజమానులకు అప్పగింత : ఎస్ఐ



నవతెలంగాణ - మల్దకల్

మల్దకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత డిసెంబర్ నెలలో పోగొట్టుకున్న 6 సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధిత యజమానులకు అప్పగించినట్లు స్థానిక ఎస్ఐ నందికర్ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలో సెల్ ఫోన్స్ పోగొట్టుకున్న వారి ఫోన్స్ సి ఈ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా 6 ఫోనులను ట్రేస్ చేసి ఫోన్‌లను యజమానులను స్టేషన్‌కు పిలిపించి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా.. చోరీకి గురైనా సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పొందుపరుచాలని సూచించారు.

తిమ్మప్పస్వామి హుండీ ఆదాయం రూ.25,62,300లు



నవతెలంగాణ - మల్దకల్

స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయం హుండీని శుక్రవారం లెక్కించగా హుండీ ఆదాయం రూ.25,62,300 లభించిందని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహల్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. గత ఏడాది రూ.24,07,139 కాగా ఏడాది అధికంగా రూ.1,55,171 ఆదాయం లభించినట్లు తెలిపారు. అలాగే చింతల ముని దేవాలయం హుండీ లెక్కించగా రూ.1,32,406 రాగా గత ఏడాది రూ.1,08,406 తో ఈసారి రూ.23,556 ఆదాయం లభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సీతారామరెడ్డి, బాబురావు అరవింద్ రావు, చంద్రశేఖర రావు, తాటికుంట రామచంద్రారెడ్డి, వీరన్నఅభిలాష్, నరేందర్, ఉప్పరి నారాయణ ,పోలీస్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఉర్సులో.. గోంగళ్ల రంజిత్ కుమార్

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలంలోని నీలహళ్లి గ్రామంలో ఉర్సు సందర్భంగా దర్గాకు వెళ్లి జంగిల్ సాబ్ ను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబుతో పాటు ఆ గ్రామ నాయకులు మునెప్ప, రామ్, జగదీష్, ఇస్మాయిల్, తిప్పన్న, రంగన్న, తదితరులతో పాటు నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు డ్యాగ దొడ్డి ఆంజనేయులు, అడవి ఆంజనేయులు, మల్దకల్, విష్ణు, ప్రేమ్ రాజ్, రంగస్వామి, రమేష్, జగదీష్, భూపతి నాయుడు, నాగేష్, దొడ్డన్న, అంజి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



పెంచికలపాడులో సందెపురాళ్ల పోటీలు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని పెంచికలపాడు గ్రామంలో వెలసిన చౌడేశ్వరిదేవి జాతర సందర్భంగా చేతిరాళ్లు ఎత్తే పోటీలను మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అంగడి బస్వరాజు శుక్రవారం ప్రారంభించారు. సందెపురాళ్ల బహుమతి దాతలు డీలర ప్రాణేష్, టీ. రమేష్ , బీ గోవిందు, బీ లంకప్ప ఉన్నారు. ఈ కార్యక్రమంలో మబ్బురాల లక్ష్మన్న, మడ్డి బాయ్ తిమ్మప్ప , కళ్ళు రంగస్వామి, తెలుగు రాముడు, కొర్ల జయన్న , కుమ్మరి తిమ్మప్ప , చాకలి రాజు , దయ్యం చౌడప్ప , ఆలూరు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఓటీఎస్‌ను స్వదియోగం చేసుకోండి

- పీఏసీఎస్ చైర్మన్



నవతెలంగాణ - గట్టు

ఏకకాల రుణ పరిష్కార పథకం ఓటీఎస్‌ను స్వదియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ కామా వెంకటేష్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సహ కార సంఘంలో తీసు కున్న రుణాలు గత 30 సంవత్సరాల క్రితం తీసుకున్న దీర్ఘ కాలిక రుణాలనకు ఓ టీ ఎస్ ఇచ్చినట్లు తెలిపారు. గట్టు మండల ప్రజ లు అందరూ ఈ ఓ టీఎస్ ను వినియోగించుకొని అప్పులను చెల్లించి మళ్లీ రుణాలు పొందే దుకు అర్హత పొందాలనిపేర్కొన్నారు. ఈ అవకాశం నెల మాత్రమే ఉంటుందని తెలిపారు.

రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - మల్దకల్

గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ హైస్కూల్లో 1975/ 76లో చదివిన టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఈ నెల 19న ఆదివారం గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ జరుపుకుంటున్నట్లు పూర్వ విద్యార్థులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 6 మంది పూర్వ అధ్యాపకులు ఉన్నవారిలో 22 మంది స్టూడెంట్స్ అందరూ కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఇం దులో భాగంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కు రూ.1,50,000 రూపాయలు సైన్స్ ల్యాబ్‌కు ఇస్తున్నట్లు నిర్వాహకులు పటేల్ జనార్దన్ రెడ్డి, మనసాని నాగరాజు, కొంకతి సురేందర్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నవతెలంగాణ - గట్టు

మండలపరిధిలోని గ్రామ శివారులో ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్నట్లు ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. అరిగిద్ద గ్రామంలో రోజు లాగానే గురువారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామంలోని కానిస్టేబుల్ గోకారి సత్య భూపాల్ రెడ్డి ట్రాక్టర్‌ను తనిఖీ చేశారు. అందులో ఇసుకకు సంబంధించి ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని గట్టు పోలీస్ స్టేషన్ తరలించారు. ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 33 జీ1080 ట్రాక్టర్ యజమాని బోయ రంగన్న పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలపరిధిలోని నారాయణ పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో నలవాల ఎల్లమ్మ మరణించింది. ఈ విషయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు దండు నరసింహకు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేయమని చెప్పగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కుటుంబ సభ్యులకు రూ.5000 లను అందజేశారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండు నరసింహకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకునమోని బాల పీర్, డీలర్ పరశురాములు, మేస్త్రి మల్లేష్, రాజశేఖర్రావు, నలవాల మురళి, ఆకున మోని మోహన్, వేముల చంద్రయ్య కడారి మల్లయ్య, నలవాల బాలు, ఏడుపుల శివ, సలేష్ తదితరులు పాల్గొన్నారు.

భౌతికకాయానికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని సల్కాపురం గ్రామానికి చెందిన పురుగుల ఈరప్ప అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆయన స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంత నాయుడు, వెంకటేష్, ఎస్.రాము నాయుడు, రాజు నాయుడు, కంగారు తిమ్మప్ప , రవి, తిమ్మప్ప, గురు స్వామి , చిరంజీవి, నాగప్ప, గుండన్న, రాజు, మల్దకల్, తిమ్మారెడ్డి, వీరప్ప, నల్లగట్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

